నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 13 సెప్టెంబరు 2024 పేజీలు 8


# సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

**కర్నూలు, మేజర్ న్యూస్ :** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటు అని రాజ్యసభ సభ్యులు టీజీ. వెంకటేష్ అన్నారు. రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్. హైదరాబాద్ లో చదువుకున్నా సీతారాం కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని టీజీ కొనియాడారు. గొప్ప పార్లమెంటేరియన్ ఏచూరి అని ఆయన కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన జీవితం సీపీఎంలో ఉన్నత స్థాయికి ఎదిగారాని ఆయన పేర్కొన్నారు. ఏచూరి మరణం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్న టీజీ వెంకటేష్ ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### అంగన్వాడీ కేంద్రాలు అందజేసే

# టేక్ హోం రేషన్ తీసుకోండి



జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్

- గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోండి
- రాష్ట్ర మహిళా చైర్మెన్ గజ్జెల వెంకటలక్ష్మీ

**కర్నూలు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలు అందజేస్తున్న టేక్ హోం రేషన్‌ను గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్ గజ్జెల వెంకలక్ష్మి అంగన్వాడీ/సిడిపిఓలకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "7వ రాష్ట్రీయ పోషణ్ మాహ్-2024" అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్జెల వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న అనేక మంది మహిళలు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను నివారించేందుకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాయన్నారు. జాతీయ మహిళా కమీషన్ ఆధ్వర్యంలో

మిగతా 2లో

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పంటలు పండించుకొని అధిక దిగుబడులను సాధించి పెట్టిన పెట్టుబడి పోను మిగిలిన వాటితో జీవనం కొనసాగిద్దామని పుట్టెడు ఆశతో పొలము దొడ్డి, పెట్టుబడి పెట్టి విత్తనాలు వేసిన రైతన్నలను నకిలీ విత్తనాల రూపంలో నట్టేట ముంచాయి. దీంతో రైతన్నల ఆశలు అడివేషులయ్యాయి. వివరాల్లోకెళ్తే మండలపరిధిలోని చిన్నబోధనం, గ్రామంలోని యమ వెంకట రామిరెడ్డి అనే రైతు జిల్ అనే మొక్కజొన్న రకమును ప్యాకెట్‌రూ.1650 రూపాయలతో కొనుగోలు చేసి ఎకరంకు మూడుప్యాకెట్లుచొప్పున ఐదు ఎకరాలకు 15 ప్యాకెట్లు సుమారు

మిగతా 2లో



విత్తనాలేని మొక్కజొన్న కంకులు చూపుతున్న రైతులు

- మూడు నెలలు కావస్తున్న విత్తనాలు పడని మొక్కజొన్నలు
- ఆదుకోకపోతే అప్పుల పాలే ..
- ఏజెన్సీలతో కుమ్మక్కైన అధికారులు
- ఎకరాకు 30 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులు
- కౌలు రైతులకు తప్పని నష్టం

### అన్నదాతను నట్టేట ముంచిన

# నకిలీ విత్తనాలు




వేసిన మొక్కజొన్న విత్తనాల సంచులతో ఖాళీ మొక్కజొన్న కండెలు



ఏపుగా పెరిగిన మొక్కజొన్న పైరు

### లోకాయుక్తలో

# 1321 ఫిర్యాదులు నమోదు

- లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలులో లోకాయుక్త సంస్థ ప్రారంభమైన తర్వాత ఈరోజు వరకు 1321 ఫిర్యాదులు నమోదు అయినట్లు జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి తెలియజేశారు. ఆయన శనివారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 18, 2022వ తేదీన లోకాయుక్త

మిగతా 2లో




మాట్లాడుతున్న లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి

# నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

- నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్



కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. రామలింగేశ్వర్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో ఈ నెల 15వ తేదీన జరిగే గణేష్ నిమర్జనానికి వినాయక ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిమజ్జనం రోజున ఎటువంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించేందుకు 100 మందికి పైగా ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగాలు

మిగతా 2లో

### స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి ప్రణాళికను

# సిద్ధం చేయండి

- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాష

**కర్నూలు, మేజర్ న్యూస్ :** సెప్టెంబరు 17వ తేది నుంచి అక్టోబరు 2వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో రోజువారీగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమానికి సంబంధించి సంబంధిత

మిగతా 2లో

సూర్య



# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి ప్రణాళికను సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతోటెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాకలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో జరిగే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అందుకుగాను ప్రతిరోజు ఒక కార్యక్రమం జరిగేలా ప్రణాళికను శుక్రవారం సాయంత్రం నాటికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ర్యాలీ, సంస్కృతిక కార్యక్రమాలు, ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛతకి భాగి దారి లో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి ఇంటి నందు వారి డంప్ యార్డులను, చెత్త దిబ్బలను తొలగించేలా ఒకరోజు కార్యక్రమం, మున్సిపల్ వారు నగరాలలోనూ, మున్సిపాలిటీలలోనూ జిల్లా పంచాయతీ అధికారి మరియు మున్సిపల్ కమిషనర్లు కలిసి ప్రణాళిక బద్ధంగా ఒకరోజు డ్రైనేజీ క్లీనింగ్, స్ప్రేయింగ్, ఒకరోజు ర్యాలీ నిర్వహించాలని, ఒకరోజు సఫాయి కర్మచారి, పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించేలా ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను తో ప్రోత్సహించాలని, పారిశుధ్య కార్మికులకు శాలరీ పెండింగ్ లేకుండా చూడాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ ఎక్కువ చేత్త పడుతుందో అక్కడ శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని,ఈకార్యక్రమాలలో గ్రామస్తులను,స్వచ్ఛంద సంస్థలైన రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, తదితరులను భాగస్వాములు చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను యాప్ నందు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిపార్ట్మెంట్ల వారీగా డ్వామా వారు నర్సరీ వాళ్లతో, డిఎఫ్ ఓ వారి సమన్వయంతో ఒకరోజు ప్లానిటేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. ఎండోమెంట్, మైనార్టీ వెల్ఫేర్ వారు గ్రామాలలోని దేవాలయాలు, మసీదుల వద్ద శుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ నిధులు సరిపోనియెడల 15 ఫైనాన్స్కి సంబంధించిన నిధులను వినియోగించుకోవాలన్నారు. ఏ మండలాల్లో, ఏ ఏ గ్రామాలలో ఏ ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు వాటి షెడ్యూల్ ను ఖచ్చితంగా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జడ్పీ సీఈవో, డిపిఒ, డీఈవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**Nippon india Mutual Fund**
Wealth sets you free
**Mutual Fund Investor Awareness Program**
To increase awareness about Mutual Funds, we conduct investor Awareness Programmes(IAPs) across the country Schedule of upcoming IAP is mentioned below:

| Date | Time | Location | Venue |
|---|---|---|---|
| 19th sept.2024 | 10:30AM | Kurnool | Hotel Mourya inn |

Koppula Veeraswamy Mobile No-9004087940
**Nippon Life India Asset Management Limited.**

# నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, సచివాలయ సిబ్బందికి విధులు నిర్వహిస్తారన్నారు. పారిశుధ్య పనుల కోసం 270 మంది కార్మికులను నియమించినట్లు వెల్లడించారు. నిమజ్జనానికి నగరపాలక రూ.41.25 లు లక్షలు ఖర్చు చేస్తుందని, అందులో రూ.10 లక్షలతో మైకులు, షామియానాలు, విద్యుత్ దీపాలు, రూ.1.5 లక్షలతో 25 ప్రదేశాలలో సిసి కెమెరాలు, రూ.1 లక్షతో కమాండ్ కంట్రోల్ రూమ్, రూ.1.75 లక్షలతో గజ ఈతగాళ్ళు, రూ.15 లక్షలతో 8 క్రేన్లు, రూ.9 లక్షలతో పెయింటింగ్, రూ.3 లక్షలతో 12 ప్రదేశాల్లో తాగునీటి సరఫరాకు నిధులు వెచ్చిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.నిమజ్జన శోభా యాత్రను విజయవంతం చేసేందుకు పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని, నిమజ్జనం రోజున చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇప్పటికే నగరపాలక అధికారులకు, సిబ్బందికి సూచించామని పేర్కొన్నారు. 6 ఘాట్లలో నిమజ్జనం జరుగుతుందని, ప్రతి ఘాట్ వద్ద ఒక క్రేన్ ఉంటుందని, అదనంగా మరో 2 క్రేన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ముందు జాగ్రత్తగా మత్స్యకార శాఖ నుండి గజ ఈతగాళ్లను పెట్టామన్నారు. నిమజ్జన శోభాయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.

## భర్త అత్త మామల పై కేసు నమోదు

**గడివేముల, మేజర్ న్యూస్ :** రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామానికిచెందినరమాదేవికి గడివేముల మండలం గడిగరేవుల గ్రామానికి చెందిన మండల బసవరాజు కి14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వివాహమైన కొన్ని రోజుల వరకు వీరి కాపురం సజావునే సాగింది . వారికి హరిప్రియ అనే కూతురు జన్మించింది. ఆ తర్వాత నుండి కొడుకు పుట్టలేదని రమాదేవిని శారీరకంగా, మానసికంగా భర్త బసవరాజు వేధిస్తూ ఉండేవాడు. అని బసవ రాజుకు బసవరాజు తల్లి జయలక్ష్మి, తండ్రి టీచర్ చంద్రుడు వత్తాసు పలుకుతూ రమాదేవిని వేధించే వారిని ఈనెల 11 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రమాదేవిని ఆమె భర్త బసవరాజు నీకు కొడుకు పుట్టలేదంటూ హింసిస్తూ ఇంట్లో ఉన్న రోకలి బండ తీసుకొని కుడి మోకాలు ,కుడి పాదం వద్ద కొట్టిబలమైన రక్త గాయం కలగజేసినదని అడ్డువచ్చిన కూతురు హరిప్రియ ను కూడా కుడి చిటికెన వేలు దగ్గర కొట్టినాడని రమాదేవి అన్న. చాకరాజు వేముల నాగేష్ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని అని ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు.

## నోటీసులకు ప్రత్యుత్తరం సమర్పించిన వైసీపీ

**కర్నూలు నగరం, మేజర్న్యూస్:** కర్నూలు నగరం స్థానిక బిరుదాదారు కూడలిలో వైసీపీ జిల్లా కార్యాలయాన్ని అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని ఈ ఏడాది జూలై 16వతేదీన నగర పాలక నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. న్యాయస్థానాల తీర్పుల నడుమ ఇప్పటికే పలుమార్లు పత్రాలను సమర్పించిన వైసీపీ తాజాగా గురువారం పలు అంశాలతో కూడి ఉప ప్రత్యుత్తర పత్రాలను నగర పాలక కార్యాలయంలో మేనేజర్ చిన్నరాముడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీమోహన్రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతను నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

(మొదటి పేజీ తరువాయి)

15000 రూపాయలు విత్తనాలు కొనుగోలు చేసి చేద్యాలు ఎరువు మందులు, పురుగుమందులు కూలీలు కలిపి ఎకరాకు 30 వేల రూపాయలు దాకా లక్షా 50 వేలు ఖర్చు చేస్తే నేటికీ మూడు నెలలు అవుతున్న మొక్కజొన్నకు కంకులు ఏమి వచ్చాయి కానీ లోపల విత్తనాలు రాలేదని రైతులబోధి ఇవ్వమంటున్నాడు. ఏడాది వర్షాలు సక్రమంగా కురువక పోవడంతో బోర్లలో అడపా దడపా వచ్చే నీటితోనే సాగు చేసుకుని పంట ఏపుగా వచ్చింది కానీ మొక్కజొన్న కంకుల్లో విత్తనాలు లేకపోవడం రైతు ఆశకు అడిఆశను మిగిల్చింది. ఏపుగా పంటను చూసి ఏడాదికి అధిక దిగుబడి వస్తుందని పెట్టుబడిపోను, పాస్తోపరకో మిగులుతుందని ఆశతో ఉన్న రైతుకు జిల్ అనే మొక్కలు నరకం నిరాశను మిగిల్చింది. ఇదే రకము( జిల్ ) మొక్కజొన్నలు పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన గురప్ప అనే రైతు చిన్న బోదనం పొలిమేరలోని పది ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన మొక్కజొన్న కంకులకు 10 గింజలు కూడా పట్టకపోవడం రైతులబోధిపోమంటున్నాడు. అలాగే పెద్ద బోధనము గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు, బోయ పెద్ద గుర్రప్ప అనే కౌలు రైతులు 15 ఎకరాలు కౌలుకు తీసుకొని గోదావరి డిలైట్ అనే మొక్కజొన్నల రకాన్ని సాగు చేశామని, అవి కూడా గింజలు పట్టకుండా ఖాళీ కంకులు దర్శనమిస్తున్నాయని ఆ రైతులు వాపోతున్నారు. వ్యవసాయ అధికారుల దృష్టికి పంటల పరిస్థితి తీసుకెళ్లిన అధికారులు ఏమాత్రం ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి జరిగిన నష్టానికి అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరారు.

# లోకాయుక్తలో 1321 ఫిర్యాదులు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

పనులు ప్రారంభమయ్యాయి అని చెప్పారు. అప్పటినుండి గురువారం వరకు లోకాయుక్త సంస్థనందు 1321ఫిర్యాదులు నమోదుఅయ్యాయని తెలిపారు. లోకాయుక్తగా పదవీకాలం ఆదివారం నుండి లోకాయుక్త విధులను ఉపలోకాయుక్త పి రజని నిర్వహిస్తారని తెలిపారు. 1972 సంవత్సరంలో న్యాయవాద వృత్తి ప్రారంభించానని, కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన పేరు నమోదు చేసుకొని న్యాయపరమైన శ్రేష్టతో న్యాయవాదిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టానని ఆయన చెప్పారు. ప్రస్తుతం లోకాయుక్త చీఫ్ జస్టిస్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ చేయబోతున్నానని ఆయన తెలిపారు. లోకాయుక్త ద్వారా చట్టవిరుద్ధమైన కార్యకర్తలకు వ్యతిరేకంగా క్రియాశీలక చర్యలు తీసుకున్నానని, వృద్ధులకు, పిల్లలకు సంబంధించిన కేసులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలనని ఆయన తెలిపారు. అందరికీ న్యాయం చేసే విధంగా ఎన్నో పరిష్కారాలు చేశానని జస్టిస్ తెలియజేశారు. విద్యుత్ ప్రమాదంలోప్రాణాలుకోల్పోయిన వ్యక్తుల యొక్క చట్టబద్ధ మైన వారసులకు సంబంధిత పవర్ కార్పొరేషన్ వారు ఎక్స్గ్రేషియా చెల్లించే విధంగా చర్య లు తీసుకొని న్యాయం చేశామన్నారు. దుర్వినియోగమైన సొమ్ములను ప్రభుత్వ ఖజానాలకు జమ చేసే విధంగా ఎన్నో కేసులను పరిష్కరించామని చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ్ రెడ్డి గారి తెలియజేశారు.

## గణేష్ ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండలంలో గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ అధ్యక్షులు మల్లా రెడ్డి, గౌరవ సలహాదారు టంగుటూరు శీనయ్యలు కృతజ్ఞతలను తెలియజేశారు. వినాయక చవితి సందర్భంగా ఐదు రోజులపాటు వినాయక మండపాల వద్ద మరియు నిమజ్జన కార్యక్రమం సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఉత్సవ కమిటీ విజ్ఞప్తి మేరకు పూర్తిగా సహాయక సహకారాలను అందించారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన బనగానపల్లె సి.ఐ క్రిష్ణయ్యకు, పోలీసు సిబ్బందికి, విద్యుత్ శాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులకు అన్ని శాఖల వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలు అందజేసే టేక్ హోం రేషన్ తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం ఎక్కడైతే మహిళల్లో రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల లోపాలు, అనీమియా తక్కువ శాతం ఉంటుందో ఉన్న జిల్లాలను గుర్తించి అక్కడ సమావేశాలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే టేక్ హోం రేషన్ను గర్భిణీ స్త్రీలు తింటున్నారా లేదా అని గర్భిణీ స్త్రీలను అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఆరోగ్యవంతంగా, రాజకీయపరంగా, సామాజికంగా వృద్ధి చెందాలన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా టిటి ఇంజెక్షన్ తీసుకోవాలని, అదే విధంగా బాలింతలు చిన్నారులకు తల్లిపాలను అందజేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు పని చేసే చోట ఇబ్బందులకు గురికాకుండా ఉండే విధంగా రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను ప్రవేశ పెట్టాయన్నారు. మహిళలు పని చేసే చోట ఎటువంటి వేధింపులు గురైన పోష్ యాక్ట్ అనేది అమలులో ఉందని గుర్తుంచుకోవాలన్నారు. చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు.అంతేకాకుండా మహిళా కమీషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకునేందుకు తగిన సహాయ సహకారాలు అందజేసిన జిల్లా కలెక్టర్కు మహిళా కమీషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో "పోషణ్ మాహ్" అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టును ఎనిమిది భాగాలుగా విభజించి గర్భిణీ స్త్రీలకు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎదుగుదల లోపం లేకుండా పూర్తి స్థాయిలో పని చేస్తుందన్నారు. నివేదిక ప్రకారం కోడుమూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు ప్రాజెక్టు పరిధిలో వయస్సు తగ్గ బరువు లేకపోవడం, అనిమియాతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలు ఈ జిల్లాలో ఎక్కువగానే ఉన్నారని సదరు ప్రాజెక్టుల మీద కూడా సిడిపిఓలు, ఐసిడిఎస్ పిడి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు అందించే టేక్ హోం రేషన్ను వారి కడుపులో ఉన్న చిన్నారులను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా వారే తీసుకునే విధంగా గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సిబ్బంది/ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో మిడ్ డే మీల్స్ ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తూ పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీ సిబ్బంది/సిడిపిఓలు పాఠశాలలను తనిఖీ చేస్తూ అనీమియాతో బాధపడుతున్న వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు స్కూల్ డ్రాప్ ఔట్స్ కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు బాల్య వివాహాలు జరగడం వల్ల చిన్న వయసులో వచ్చే గర్భం పట్ల అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పని చేసే చోట వేధింపులుగురైతే ఎటువంటి భయాందోళనకు గురికాకుండా సంఘటికంగా పోరాటంచేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి జిల్లా యంత్రాంగం వైపు నుంచి కూడా పూర్తి స్థాయి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మహిళ, శిశుసంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబరు 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు పోష మహోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని, అయితే ఈ సంవత్సరం మాత్రం మహిళా కమీషన్ సమన్వయంతో జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహించుకుంటున్నామన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా పిల్లల్లో, మహిళల్లో రక్తహీనత, పోషణ ఆహార లోపాన్ని నివారించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో 1886 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని వాటి ద్వారా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 40వేల మందికి, చిన్నారులకు సుమారుగా 1లక్ష 7వేల మందికి సేవలు అందిస్తున్నామని ఇందులో 45 వేల ప్రీ స్కూల్లో చిన్నారులు ఉండడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలకు ఏ రాష్ట్రంలో లేని విధంగా న్యూట్రిషన్ కిట్ బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు అందజేస్తామన్నారు. అనంతరం పది మంది గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర మహిళ కమీషన్ ఛైర్మన్, జాయింట్ కలెక్టర్, సిడబ్ల్యుసి కమిటీ చైర్మన్ చేతుల మీదుగా సీమంతం నిర్వహించి వారు తీసుకోవాల్సిన పోషకాహారలు, జాగ్రతలపై పలు సూచనలు చేశారు.అంతకుముందు సునయన ఆడిటోరియం ఆవరణంలో చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్ ను రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్, జాయింట్ కలెక్టర్ పరిశీలించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# అప్పుల బాధతో రైతు మృతి



మృతి చెందిన రైతు (ఫైల్)

**ఆస్పరి, మేజర్ న్యూస్:** తన పొలంలో పత్తి పంట వేసి పంట రాలిపోవడంతో ఎన్ని క్రిమిసంహారక మందులు పిచికారి చేసినా కూడ పత్తి పంట కుళ్ళిపోవడంతో దిగులు చెంది వ్యవసాయం కోసం అప్పులు చేసిన పెట్టుబడులు కూడ రావేమోనని రైతు క్రిమిసంహాకర మందు తాగి ఆత్మహత్యానికి పాల్పాడ్డాడు. ఆస్పరి మండలం బిల్లేకల్లు గ్రామానికి చెందిన సుంకన్న(38) తనకున్న మూడెకరాల భూమిలో పత్తిపంట సాగు చేశారు. ఆగస్టు 27న తన వేసిన పంటను చూసి వచ్చి పత్తి పంట సక్రమంగా రాదేమోనని మనశ్శాంతికి గురై ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్యానికి పాల్పాడ్డాడు. మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులు గమనించి ఆదోని ఏరియాసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా, మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ, మృతి చెందినట్లు ఆస్పరి సిఐ మస్తాన్ వలి తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలుపుతూ, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య లలిత ఇద్దరు సంతానం కలరు.

# మాజీ జడ్పీటిసి హత్యాయత్నం.. ముద్దాయి అరెస్ట్

## – రిమాండ్‌కు తరలింపు



దళవాయి మంగమ్మను పరామర్శిన వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు అయిన దళావాయి మంగమ్మపై హత్యాయత్నం చేసిన ముద్దాయి కురువ మల్లయ్యను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. గత రెండురోజులక్రితం పొలం విషయంపై మాజీ జడ్పీటిసి సభ్యురాలు అయిన దళావాయి మంగమ్మ, కురువ మల్లయ్య ఇద్దరి మద్య వాదోపవాదాలు జరిగి మంగమ్మపై కత్తితో కురువ మల్లయ్య దాడిచేసిన విషయం తెలిందే. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదోనిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. హత్యాయత్నం చేసిన కురువ మల్లయ్యపై కేసు నమోదుచేసి ధర్యాప్తుచేయగా గురువారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. దళవాయి మంగమ్మను వైకాపా నాయకులు ప్రదీప్‌రెడ్డి, మురళీరెడ్డి పరామర్శించడం జరిగింది.

# మంచి ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత దూరం



మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావని

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు , మహిళలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురి కాకుండా దూరం చేసుకోవచ్చునని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావనీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాశ నగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాల మాసోత్సవ కార్యక్రమం అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పావనీ మాట్లాడుతూ గర్భవతులకు రక్తం తక్కువ గా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, అందు వల్ల వారు ఆకుకూరలు, పాలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆకు కూరల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుందని రక్తం పెరుగుతుందన్నారు. బాలింతలు, గర్భిణీలు అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే బాల సంజీవినిని కచ్చితంగా వాడుకోవాలన్నారు. గర్భవతులు మంచి విశ్రాంతి తీసుకోవాలన్నారు. గర్భవతులు 10 నుంచి 12 కేజీల అదనంగా బరువు పెరిగితే వారు మంచి ఆరోగ్యంగా ఉన్నట్లని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటిస్తే

# దిగుబడులను సాధించవచ్చు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రైతులు ఎక్కువ క్రిమి సంహారక మందులు ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం వల్ల రైతు తక్కువ పెట్టుబడిలో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో పొలం బడి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సేంద్రియ పద్ధతి ద్రవ జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసే పద్ధతులను ఎలా ఉపయోగించాలో వివరిస్తూ చేసి చూపించారు. అలాగే ఖరీఫ్‌లో సాగు చేసుకున్న పంటలను రైతులు ఇకేవైసి చేయించుకోవాలని, ఈ నెల 15వ తేదీ లోపల ఇకేవైసీ చేయించుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్లు చూడాలని ఆయన అన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన పంటలను పండించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు వివరిస్తున్న వ్యవసాయ అధికారి

# రూ.23.55 లక్షల ఫర్టిలైజర్స్ అమ్మకం నిలుపుదల



రికార్డులను పరిశీలిస్తున్న డిఐఓ, ఏడిఏ, ఏఓ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ , ఏడిఏ రాజశేఖర్, ఏఓ ప్రసాదరావులు పలు ఫర్టిలైజర్స్ షాప్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మురళి ఎంటర్‌ప్రైజెస్, అర్పిత ఎంటర్‌ప్రైజెస్‌లలో బిల్లు బుక్‌లు, రిజిస్టర్లు, నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. గ్రౌండ్ నిలువలు వ్యత్యాసం ఉన్నందున రూ. 23.55 లక్షల విలువల గల ఫర్టిలైజర్స్ అమ్మకపు నిలుపుదల చేసినట్లు ఏఓ తెలిపారు. ఈ సందర్భంగా డిఐఓ మురళికృష్ణ మాట్లాడుతూ హోల్‌సేల్, రిటైల్ దుకాణం యజమానులు రైతులకు ఎరువుల కొరత లేకుండా సక్రమంగా సరఫరా చేయాలన్నారు. రిజిస్టర్, గ్రౌండ్ బ్యాలెన్స్ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఎంఆర్‌సి కంటే అధిక ధరలకు విక్రయించరాదన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# క్రైమ్ స్పాట్

# సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ మృతి దేశంలో వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి గిడ్డయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ జిల్లా సమితి తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో జరిగిన అనేక ప్రజా, కార్మిక, శ్రమజీవుల ఉద్యమాలకు సీతారం ఏచూరి నాయకత్వం వహించారన్నారు.

# వ్యక్తిపై దూసుకెళ్లిన లారీ

## – వ్యక్తి దుర్మరణం

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోని (ప్రకాష్ నగర్) ఎస్సీ కాలనీకి చెందిన గిడ్డయ్య అనే వ్యక్తిపై లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం బహిర్భూమికెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కర్ణాటకలోని బళ్ళారి నుండి ఆదోని వైపు వస్తున్న ట్యాంకర్ (లారీ) నెంబర్ 16ఏ 7384 రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిపైకి ట్యాంకర్ లారీ దూసుకెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుండి పరార్ కావడానికి ప్రయత్నిస్తుండగా, స్థానికులు పట్టుకొని ట్రాఫీక్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫీక్ పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సరోజమ్మ, నలుగురు పిల్లలు ఉన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత



అక్రమ కర్ణాటక మద్యంతో సెబ్ పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్:** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్టుచేసి కేసు నమోదుచేసినట్లు సిఐ మహబూబ్‌భాష తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దేవరబెట్ట గ్రామ క్రాస్ దగ్గర కోసిగి గ్రామానికి చెందిన కంపాటి మధుకృష్ణ, బూగేనిరవి అనే ఇద్దరు బజాజ్ పల్సర్‌పై 768టెట్రాప్యాకెట్ల అక్రమ కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో యస్ఐ రమేష్, సిబ్బంది దాడులుచేసి పట్టుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలిస్తున్నటుల తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేళ్ళు నాగరాజు, మధుసూదన్ ఉన్నారు.

# కరెంటు షాక్‌తో యువకుడు మృతి



దాసరిఅర్జున్(ఫైల్)

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో దాసరి వెంకటేష్ కుమారుడు అర్జున్(17) తమ మిద్దెమీద గడ్డి పెరకడానికి వెళ్లి ఇంటిపై ఉన్న కరెంటు తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డారు.తెలిసిన వివరాల ప్రకారం చింతకుంట గ్రామంలో నివాసం ఉంటున్న దాసరి వెంకటేష్‌కు ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు.అయితే తమ ఇంటిపై చింతకుంట నుండి ఎం.కె పల్లి గ్రామానికి 11కె.వి. విద్యుత్ లైన్ వెళ్లింది.గతంలో కాలనీ వాసులు కరెంటు లైన్‌ను మార్చుమని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించారు.దానికి సంభందించిన కరెంటు స్తంబాలు కూడా మంజూరు అయినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో అలాగే నిర్లక్ష్యంతో గడిపారు.ఇంటిపై ఉన్న కరెంటు తీగలను గుర్తించని అర్జున్ ఇంటిపై ఉన్న గడ్డిపీకుతూ ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగలడంతో కరెంటు షాక్‌కు గురైయ్యారు.బళ్లారి ఆసుపత్రికి తరలించగా మార్గమద్యంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యతో యువకుడు మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు.భాదిత కుటుంబాన్ని ఆధుకోవాలని గ్రామస్థులు కోరారు.

# సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఐ సంతాపం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రెడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆయన మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగరాముడు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పార్లమెంట్ సభ్యులుగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

# మృతుడికి ఎమ్మెల్యే నివాళి



మృతుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండలంలోని చిగిలి గ్రామ సర్పంచు రాధాకృష్ణ తండ్రి తిప్పన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తిప్పన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధాకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అధైర్యపడొద్దని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ మండల కన్వీనర్ సుంకర రామాంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, ఎంపిటీసీ తిమ్మప్పలు ఉన్నారు.

సూర్య
శుక్రవారం | 13 సెప్టెంబర్ 2024

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎన్‌సిసి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం మహిళా విద్యార్థినులకు ఎన్‌సిసి నమోదు ఎంపికలు జరిగాయి. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఆచార్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా 9వ ఆంధ్ర బాలికల బెటాలియన్ కర్నూలు ఎన్‌సిసి కమాండింగ్ అధికారి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబి ఫిలిప్, 9వ ఆంధ్ర గర్ల్స్ మేనేజర్ ప్రియ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పిలిప్ మాట్లాడుతూ మహిళలు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌సిసితో చేరి నాయకత్వ లక్షణాలతో ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలని అందుకు ఉన్న అవకాశాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న కళాశాల విద్యార్థినులు మీకు ఉన్న సీట్లు అన్ని సద్వినియోగం చేసుకోవాలని


మాట్లాడుతున్న కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోలి ఫిలిప్

దాదాపు 62సీట్లు ఉన్నాయని వాటిని వినియోగిఒంచుకుని ఆత్మవిశ్వాసం పెంపొందించు


హాజరైన ఎన్‌సిసి విద్యార్థినులు

కోవాలన్నారు. ప్రియ మాట్లాడుతూ కొత్తగా ఎన్‌సిసిలో చేరుతున్న కళాఆల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నతమైన లక్ష్య సాధన దిశగా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో మైనర్ కోర్సుగా ఎన్‌సిసిలో చేరిన వాళ్లు రెండు విధాలుగా లాభపడతారని అందువల్ల ఈ కళాశాలలో ఉన్న మొదటి సంవత్సరం ఎన్‌సిసి పెడుతున్నామని అందువల్ల ఈకళాశాలలో ఏదో పేరుకు మూడు సంవత్సరాలు చదివి సర్టిఫికెట్ పొందడం కాకుండా అనేక విషయాలలో మార్గదర్శకులుగా ఉంటూ జీవితాలను ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా విద్యార్థినులు ఎసిసి స్పోర్ట్స్ వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దీనివల్ల శారీరక దారుఢ్యం ఏర్పడి అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు.

### వరద బాధితుల సహాయం కోసం విరాళాలు సేకరించిన

## బోడెమ్మనూరు హైస్కూల్ విద్యార్థులు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్‌:** గత వారంలో విజయవాడ నగరాన్ని వరదలు భీభత్సం సృష్టించాయి. ఈ వరద బాధితుల సహాయం కోసం తమ వంతు బాధ్యతగా బోడెమ్మ నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూ. 11,000లను సేకరించి తమ సహృదయాన్ని చాటుకున్నారు. ఈ మొత్తాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి గురువారం అందజేశారు. విద్యార్థుల వెంట పాఠశాల ఉపాధ్యాయులు విప్రనారాయణాచారి, దాసు ఉన్నారు.


సేకరించిన విరాళాన్ని కలెక్టర్ రాజకుమారికి అందజేస్తున్న విద్యార్థులు

## నగర పాలన వినాయకుడి వద్ద అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కమిషనర్ పివి.రామలింగేశ్వర్ ప్రారంబించారు. అన్నదానం ఒక మహత్కార దైవ కార్యమన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సీనియర్ అసిస్టెంట్లు రామక్రిష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు మీనాక్షినాయుడు సాయం

**- ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో వెయ్యి నిత్యావసర కిట్లు పంపిణీ**

**- కష్ట సమయాల్లో బాధితులకు అండగా నిలిచి పెద్ద మనసును చాటుకున్న పెద్దాయన**

**- టిడిపి నాయకులు బుద్దారెడ్డి**

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు ఆదోని తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. వరదల్లో సర్వస్వం కోల్పోయి అల్లాడిపోతున్న వరద బాధితులకు 1000 నిత్యావసర సరుకుల కిట్లను ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పంపిణీ చేసి తన పెద్ద మనసును చాటుకున్నారు అని టిడిపి నాయకులు బుద్దారెడ్డి, మల్లికార్జునలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గురువారం విజయవాడలోని వరద బాధితులకు దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే ఆహారంకు సంబందించిన కిట్లను టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఒక్కో కిట్టులో వెయ్యి రూపాయలు విలువచేసే బియ్యం, కందిపప్పు, చింతపండు, ఉల్లిగడ్డలు, నూనె ప్యాకెట్, గోధుమపిండి, చక్కెర, జీలకర్ర ఆవాలు తదితర ఆహార పదార్థాలు ఇందులో ఉన్నాయి. ఈ నిత్యావసర కిట్లను విజయవాడ పరిధిలోని 54వ వార్డు ఊర్మిళ నగర్, గొల్లపూడి వీధి, భోజీ నగర్, భవానీపురం కాలనీలలో తిరిగి వారు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మీకు అండగా మేమున్నాం, ఎవరు ఎటువంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని ఉమాపతి నాయుడు వరదలో దెబ్బతిన్న కుటుంబాలకు మనో ధైర్యం ఇచ్చారని తెలిపారు. ఆదోని టిడిపి మీనాక్షినాయుడు తరపున వరద బాధితులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. వరద పరిసర ప్రాంతాలలో సహాయం అందజేసిన అనంతరం టీడీపీ శ్రేణులకు విజయవాడ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారన్నారు. విపత్తు సమయాల్లో బాధితులకు పెద్దాయన మీనాక్షినాయుడు అండగా నిలవడం పట్ల ఆదోని ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. విజయవాడ పంపిణీ కార్యక్రమంలో వీరితో పాటు ఎంపీ కేశినేని చిన్ని, రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డిలతో పాటు ఆదోని టిడిపి నాయకులు శ్రీనివాస్ ఆచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.


బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేస్తున్న ఉమాపతి నాయుడు

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లోని పలు గ్రామాల్లో అధిక వర్షాలకు టమోటా, ఉల్లిగడ్డ, సజ్జ, వేరుశెనగ, పత్తిపంటలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ. 20వేలు చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాస్, మండల కన్వీనర్ కారం నాగరాజు, వైఎస్సార్ జిల్లా నాయకులు బాబుల్‌రెడ్డి, శ్రీరంగడు, జూటూరు జయచంద్రరెడ్డి, చిన్నహాల్తి, పెద్దహాల్తి, చక్రాల, రాంపల్లి, శభాష్‌పురం గ్రామాల సర్పంచులు కేశవరెడ్డి, నాగరాజు, శ్రీరాములు, మణింద్ర, రవి, తుగ్గలి మండలం వైఎస్సార్ నాయకులు రాంపల్లి నాగభూషణ్‌రెడ్డి, పెండేకల్లు గోపాల్‌రెడ్డి, రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి, లంకాయపల్లె హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

## అన్వర్‌బాషను పరామర్శించిన బి.సి రాజారెడ్డి


అన్వర్ బాషను పరామర్శిస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా అడ్వైజరీ మాజీ కమిటీ మెంబర్ బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి గురువారంనాడు టీడీపీ బి.సి మైనార్టీ జిల్లా నాయకుడు అన్వర్‌సాహెబ్‌ను పరామర్శించారు. ఇటీవల అన్వర్ సాహెబ్ గుండెకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బి.సి రాజారెడ్డి అన్వర్ సాహెబ్ ఇంటికెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### వక్ఫ్ బోర్డ్ భూములు జోలికి వస్తే

## బిజెపికి మూల్యం తప్పదు

### వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలి: ఇన్సాఫ్



**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** మైనారిటీ వక్ఫ్ బోర్డ్ స్థలాల జోలికి వస్తే బిజెపికి గుణపాఠం తప్పదని, తక్షణమే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఇన్సాఫ్ పట్టణ గౌరవాధ్యక్షులు కెసి జబ్బర్, అధ్యక్షులు సమీముల్లా, కార్యదర్శి రహిమాన్ పేర్కొన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ఇన్సాఫ్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా దాదావాలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు కేసి జబ్బర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సమీవుల్లా, రహిమాన్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలో కి వచ్చిన బిజెపి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు.. ముస్లిం మైనార్టీలపై అనేక రూపాలలో ఎన్డీఎ ప్రభుత్వం దాడులు కొనసాగిస్తుందని, అందులో భాగంగా పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరిస్తూ 40 ప్రతిపాదనలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ చట్ట సవరణ చాలా దుర్మార్గమైనదని, దేశవ్యాప్తంగా లక్షల ఎకరాలు భూములు కలిగిన మూడవ అతిపెద్ద సంస్థ వక్స్ బోర్డ్ ఉన్నదన్నారు. ముస్లిం మైనార్టీల భాష, సాంస్కృతిక, ఆర్థిక, విద్య, ఉపాధి సామాజిక అభివృద్ధి భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధార్మిక కార్యక్రమాల కోసం దూర దృష్టితో పూర్వీకులు తమ ఆస్తులను, భూములను వక్ఫ్ చేశారన్నారు. ఈ భూములను రక్షించి మైనార్టీలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో వక్ఫ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఏ ఉద్దేశంతో ఈ బోర్డు ఉందో ఆ ఉద్దేశాన్ని నిర్వర్తించడంలో కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విస్మరించాయన్నా రు. వక్ఫ్ ఆస్తులను కాపాడవలసిన వారే అక్రమాలకు, కబ్జాలకు పాల్పడుతున్నారు. బిల్లు సవరణ పేరుతో అన్యమతస్తులను వక్స్ బోర్డులో పెట్టడం వల్ల వక్స్ లక్ష్యాలను విస్మరించడమే అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ముస్లింలు అభివృద్ధి పట్ల గాని, వక్స్ ఆస్తుల రక్షణ పట్ల గాని చిత్తశు ద్ధి ఉంటే రంగనాథ మిశ్రా సిఫారసులను, సచార్ కమిటీ నివేదికలను తెప్పించుకొని ముస్లింల అభివద్ధికి చేసిన సూచనలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వక్స్ చట్ట సవరణ ద్వారా ముస్లిం మైనార్టీలకు వక్స్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేస్తుందన్నారు. దర్గాలు, మసీదులు, పీర్ల చావడి తదితర వాటిపై వారసులకు నిర్వహణ కమిటీలకు ఎలాంటి హక్కులు లేకుండా వారి నుండి ఆస్తులను లాగేసుకోవడం కోసం చేస్తున్న చట్టం తప్ప మరొకటి కాదన్నారు. ఈ బిల్లు పార్లమెంటులో జాయింట్ యాక్షన్ పార్లమెంటరీ జెపిసికి ఇచ్చారని, తమ ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వక్స్ చట్ట సవరణ పై ఒత్తిడి తీసుకొని వచ్చి వక్స్ చట్ట సవరణను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ కమిటీ నాయకులు ఖాజా , ఇస్మాయిల్,అజారుద్దీన్, ఖాదర్,సమీర్, నబి సాబ్, భాష మహబూబ్, కాజా, షరీఫ్, నబి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## – సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య



వరద బాధితులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రరాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య పేర్కొన్నారు. గురువారం సీపీఐ నాయకులు వరద బాధితుల కోసం సేకరించిన నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలను ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరద బాధితులకు సహాయంగా సీపీఐ తమ వంతు బాధ్యతగా సేకరించిన రూ. 20వేలు విలువచేసే నిత్యావసర వస్తువులు (బియ్యం, కందిపప్పు, మంచినూనె) రూ. 50వేలు విలువ చేసే నూతన వస్త్రాలను ప్రత్యేక వాహనంలో తరలించి బాధితులకు అందజేశారు. కేంద్రప్రభుత్వం తక్షణమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నభీ రసూల్, మండల కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, ప్రజాసంఘాల నాయకులు నెట్టికంతయ్య, వెంకటరామిరెడ్డి, గిడ్డయ్య గౌడ్, మాదన్న, నాగేంద్ర, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకాయుక్త జసిస్ట్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



పూలమొక్క అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఏపీలోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డిని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. లోకాయుక్త కార్యాలయంలో జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డికి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బాల్య వివాహాలను అరికట్టండి : సీడీపీవో

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని సీతారామాపురం-1అంగన్ వాడి కేంద్రం నందు పౌష్టిక ఆహార మహోత్సవాలలో భాగంగా డోన్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.శంషాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గర్భవతులు,బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం ఎంత అవసరమో,చిన్న పిల్లలకు బాల్య వివాహాలను అరికట్టలని సూచించారు. ఎక్కడైనా మీరు నివసించే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరిగితే తనకు సమాచారం ఇవ్వాలని, చిన్న పిల్లలు బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులు,ఆమెను వివాహం చేసుకునే అత్తింటి వారిపై కేసులు నమోదు చేసి, అమ్మాయికీ రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ రాధమ్మ,తిమ్మమ్మ, శోభా రాణి, ఆ పాఠశాలప్రధానోపాధ్యాయులు ,గర్భవతులు,బాలింతలు కిశోర బాలికలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు

# జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఈ నెల 14వతేదీ నుంచి 15వరకు విశాఖపట్నం జిల్లా భీమిలిలో జరుగబోయే 49వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా యోగా సంఘం చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు లక్ష్మికాంతరెడ్డిలు ఆకాక్షించారు. గురువారం కర్నూలు నగరంలోని బస్టాండు వద్ద రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడాకారులు అంకితభావంతో సాధన చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్‌శెట్టి, యోగా సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి సాయిక్రిష్ణ, కోశాధికారి ఈశ్వర్‌నాయుడు, మునిస్వామి, శశిధర్, రమణమూర్తి, గణేష్ పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# భక్తులకు అన్నదానం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎరుకుల కుమార్, ఎరుకల మునెమ్మ, ఎరుకల వంశీ, ఎరుకల బబ్లూ, తిలక్‌సాయి, తులశమ్మ, శాంతి, శృతి, నందిని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆకస్మీక తనిఖీలు



**ఓరకల్లు మెజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైవేట్ పాఠశాలు శ్రీ వాణి విద్యానికేతన్ శాంతమ్మ స్కూలు పాఠశాలలను లొద్దిపల్లె గ్రామంలోని బీసీ బాలురవసతి గృహాన్ని ఆకస్మికంగా మండల విద్యాధికారి ఓంకార్ యాదవ్గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పథకాన్ని పరిశీలించారు విద్యార్థులకు నిర్వహించే పరీక్షలపై పాఠశాల పద్యాలతో సమీక్ష నిర్వహించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు నైపుణ్యానికి వెలికి తీయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను రాష్ట్రం నుంచి వెలివేయండి

## – టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ కూల్చేందుకు కుట్ర చేసిన జగన్‌ను రాష్ట్రం నుంచి వెలివేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. 80టన్నులకుపైగా బరువున్న మూడు పడవులను బ్యారేజీకి ఢీకొట్టించారన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన వ్యక్తి రాష్ట్రంలో ఉండటం ప్రజలకు ముప్పు అన్నారు. జగన్‌ను రాష్ట్రం నుంచి వెలివేసి ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడం సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. జగన్ ఇప్పటికైనా బుద్ది తెచ్చుకొని మారాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రంలో జగన్ కనుమరుగు కావడం ఖాయమన్నారు.

# కర్నూలులో మొదటిసారిగా స్క్రీన్‌ప్రింటింగ్



స్క్రీన్‌ప్రింటింగ్ వేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలులో మొట్టమొదటిసారిగా స్క్రీన్ ప్రిటింగ్, బ్లాక్ ప్రింటింగ్ అందుబాటులోకి తెచ్చినటుల శ్రీలత తెలిపారు. కర్నూలు నగరంలోని బిక్యాంప్ శ్రీలక్ష్మినగర్‌లోని తన నివాసంలో టైలర్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు ఫ్యాషన్‌ను జయించేందుకు రూ.వేలు ఖర్చు చేసి చీరలను కొంటున్నారన్నారు. కొన్ని రోజుల తర్వాత వాటిని పక్కన పెడుతున్నారన్నారు. దీంతో వాటి లుక్ చెడిపోతుందన్నారు. వాటికి తాము కొత్త అందాన్ని తెస్తామన్నారు. ఇలాంటి సర్వీస్ జిల్లాలో ఎక్కడా లేదన్నారు. ఆసక్తి ఉన్నవారు 8099943050నెంబరును సంప్రదించాలన్నారు.

# జిఆర్‌పి అంటే బివి.. మార్క్

- ★ గడ్డం నారాయణరెడ్డి తెలుసుకుని మాట్లాడాలి
- ★ ఎమ్మెల్యేని విమర్శ చేసే స్థాయి ఎక్కడిది..?
- ★ ప్రతిపక్ష నాయకురాలు విమర్శకు బివి విమర్శించారు
- ★ అదే స్థాయిలో సీనియర్లు విమర్శించాలి
- ★ నందవరం తమ్ముళ్లు హితవు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలకు పేరు బివి కుటుంబానిదే.. అది కేవలం బివి మార్క్‌తో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టు.. దాన్ని విషయాలు అన్నీ క్షన్నంగా బివి కుటుంబానికే తెలుసు.. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి జిఆర్‌పి గురించి మాట్లాడే అవగాహన లేదు అనడం గడ్డం నారాయణరెడ్డి కి ఎక్కడిది అని నందవరం తెలుగుదేశం నాయకులు కాశింవలి, ఎన్ . నారాయణరెడ్డి, లు పేర్కోన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గడ్డం నారాయణరెడ్డి బివి పుణ్యామా అంటూ తుంగభ ద్ర దిగివ కాలువ డైరెక్టర్ అయిన విషయం మరిచిపోయ్యారన్నారు. 5 మందిలో అయనకే నాడు పట్టం కట్టలేదా అది తెలుసుకుని విమర్శలు చెయ్యాలన్నారు. పూలచింత, చిలకలడోన పథకాలకు నీరు చేరేలోపు కాలువద్వార అక్కడి రైతులు నీరు సాగుకు తరలించిన విసయాలు పరిగణలోకి రావా అన్నారు. దిగువకాలువ అధికారుల అందించిన లెక్కలు చూపుతూ విమర్శలు చెయ్యడం సబబు కాదన్నారు. గురురాఘవేంద్ర పథకం నీళ్లు ప్రస్తుతం రైతులకు వర్షాల వల్ల అవసరం లేదు అన్న విసయం తెలుసుకోవాలన్నారు. దివంగత మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి చొరువతో వచ్చిన ప్రాజెక్టును విస్మరించే ప్రసక్తి తనయుడు బివి జయనాగేశ్వరరెడికి పట్టలేద న్నారు. చీటర్లు, ట్యూటర్లు ఎవరన్నది త్వరలోనే మీ నాయకులకు అర్థం అవుతుందని దుయ్యబట్టారు.నాడు చిలకల డోన చెరువు దగ్గర వైసిపి పాలన కడగొమ్ము పగలగొడితే చెన్నకేవవరెడిని విమర్శించిన తమరు నేడు రెండుమూతుల పాములా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నీరు ఎవరికి పోతున్నాయి.. ఎక్కడకు పోతున్నాయన్న విషయం మీకే అవగాహన లేక బివికి అవగాహన లేదంటారా.. ఈ మాటను గడ్డం వెనక్కు తీసుకోవాలని డిమాండ చేశారు. తనకు ఎల్ఎల్‌సి మాజీ డైరెక్టర్ గా అవకాశం అందించిన ఘనత మా ఎమ్మెల్యే బివిది కాదా అన్నారు. ఎన్నికల ముందు వైకాపాలో చేరి అంతలోనే ఆకాశానికి నాడు పొగిడిన నోరు నేడు విమర్శలు చేస్తుంది అంటే దాని అర్థం ఎక్కడికి పోతుందో తెలుసుకోవాలని సూచించారు. ముందుగా వైకాపా నాయకురాలు బుట్టా రేణుక విమర్శలు చేశాకనే ఎమ్మెల్యే విమర్శించడం జరిగింది కావున దానికి అమెనే మరో విమర్శను చేస్తారు కానా గడ్డ నారాయణరెడ్డి విమర్శ చేయ్యడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో దర్మాపురం గోపాల్, డీలర్ లచ్చప్ప, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధికదిగుబడులు



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యావన శాఖ అధికారి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్** : ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు సాధ్యం అని ఉద్యాన వనశాఖ అధికారి శ్రీవాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ జాతీయ నూను గింజలు అయిల్పామ్ పథకంలో భాగంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటల సాగు ను ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంతాంజలి కంపెనీ వారు ఎకరంకు 57 మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేస కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన బరగొడ్ల హుస్సేన్ బాష



లక్ష్మీ నరసింహ కు పూలమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్** : నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మూడోసారి ఎన్నికైన లక్ష్మీ నరసింహయాదవ్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు బరగొడ్ల హుస్సేన్ బాషా, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ భాష, చాగలమర్రి మండల కాంగ్రెస్ పార్టీ షేక్ గౌస్,నజిర్ భాష, మీరావలి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత ముందుకు తీసుకుపోతామని ఆకాంక్షించారు.

## వరద బాధితులకు అండగా మేముసైతం



**ప్యాపిలి,మేజర్ న్యూస్:** వరదల దాటికి అతలాకుతలమైన విజయవాడ ప్రజలను ఆదుకోవడం కోసం మేము కూడాసైతం ముందుకు వచ్చామనీ, గ్రామంలోని ఇంటింటికి తిరిగి వరద బాధితులను అండగా నిలవడం కొరకు బియ్యం సేకరించామనీ మండల పరిధిలోని అలేబాద్ తాండ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అన్నారు. గ్రామంలోని ప్రజలు సైతం వారివంతుగా 1700కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరిగిందని, సేకరించిన బియ్యాన్ని గురువారం రెండు ఆటోలలో తరలించి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డికి అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నంద్యాల జిల్లా సెక్రటరీ ఎం.గోపినాయక్, సాలమ్మ, రామకోటి, హరిప్రసాద్, శంకర్, మద్దిలేటి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి - బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఈ నెల 18వ తేదీన బనగానపల్లెలో నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బనగానపల్లె నియోజకవర్గంతోపాటు నంద్యాల జిల్లాల చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి బి.సి ఇచ్చిన హామి ప్రకారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 18న బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 9ప్రముఖ కంపెనీలతోపాటు దాదాపుగా 1191పోస్టులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో ఎస్.ఎస్.సి, ఐ.టి.ఐ, ఇంటర్, డిగ్రీ , డిప్లొమో మరియు పి.జి పూర్తి చేసి 18 సంవత్సరాల నుండి 45సంవత్సరాల వరకు ఉన్న వారు వారి విద్యార్హత పత్రాలతోపాటు ఆధార్‌కార్డు, రెండు ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. వారి వివరాల కోసం 6303444165, 9705998056 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను బి.సి ఇందిరమ్మ ఆవిష్కరించారు.

## పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి

**జీజీహెచ్ సూపరింటెండెంట్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో వాటర్ ట్యాప్‌ల మరమ్మత్తులను పూర్తి చేయాలన్నారు. ఎమర్జెన్సీ ఓటీలోని కండోమినేషన్ పరికరాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరణమ, కిరణ్‌కుమార్, రమేష్‌బాబు, సావిత్రిభాయి పాల్గొన్నారు.



## చేయి చేయి కలుపుదాం..వరద బాధితులకు అండగా నిలుద్దాం..

**పద్మ విద్యా వికాస్ కరస్పాండెంట్ బడే సాహెబ్..**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** చేయి చేయి కలుపుదాం వరద బాధితులకు అండగా నిలుద్దా మని పద్మ విద్య వికాస్ స్కూల్ హెడ్మాస్టర్ బడే సాహెబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో విజయవాడ నగరం వద్ద వరద బీభత్సానికి అతలాకుతలమైన విషయం యావత్ రాష్ట్ర ప్రజలందరికి తెలిసిందే,, అక్కడి ప్రజలకు తినడానికి తిండి లేక, త్రాగునీరు లేక, నిలువ నీడ లేక, ఆర్తనాధాలతో అల్లాడిపోయిన విషయం మనం చవి చూసామన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మానవత దృక్పథంతో స్పందిస్తూ పద్మ విద్యా వికాస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి వరద బాధితుల ఆర్థిక సహాయం కోసం 200 రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద పంపించడం జరిగిందని తెలిపారు. మానవత్వంతో ప్రతి ఒక్కరు తమ వంతుగా వరద బాధితులను ఆదుకునేందుకు తమకు తోచినంత ఆర్థిక సాయం చేసేందుకు ముం దుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు, పాల్గొన్నారు.

## సాయిప్రసాద్ రెడ్డిని తిడితే ఆదోని అభివృద్ధికాదు ఎమ్మెల్యే గారూ..

**గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ జిల్లా ఉన్నతాధికారులకు సంబంధించినది**

**ప్రజల పట్ల బాధ్యత, అపార అనుభవం, ముందుచూపు ఉన్న వ్యక్తి సాయిప్రసాద్ రెడ్డి**

**ముందు అభివృద్ధి పైన, మెడికల్ కాలేజీ పైన ఎమ్మెల్యే దృష్టి సారించాలి**

**ఎమ్మెల్యే పార్థసారథికి వైసీపీ నాయకులు స్ట్రాంగ్ రిప్లే**



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఏదో.. మీ అదృష్టం బాగుండి పదవి వచ్చింది. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని తిట్టినంత మాత్రాన ఆదోని అభివృద్ధి చెందదు. మీరు ఎన్నికల్లో ప్రజలకు హామీలను నెరవేర్చేవిధంగా ముందు ఆదోని అభివృద్ధిపై దృష్టి సారించాలని వైసిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు ఎమ్మెల్యే పార్థసారథికి స్ట్రాంగ్ రిప్లే ఇచ్చారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గణేష్ నిమజ్జనానికి ఒకరోజు ముందు ఎమ్మెల్యే పార్థసారథి గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ పై ఏమాత్రం అవగాహన లేకుండా విలేకరుల సమావేశంలో మాట్లాడి ఆదోని ప్రజలను గందరగోళానికి గురి చేశారని విమర్శించారు. అధికార మదంతో సాక్షాత్తు దేవుళ్ళనే తన ఇంటి ముందు నుంచి నిమజ్జన తరలింపు చేశారని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిపై తాజా ఎమ్మెల్యే పార్థసారథి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత ఎమ్మెల్యే పదవిలో ఉన్న పార్థసారథి సున్నితమైన అంశాలు మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మత పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మేధావుల నిర్ణయం మేరకే ఆదోనిలో గణనాథుల నిమజ్జన ఊరేగింపు వెళ్లేందుకు కొన్ని దశాబ్దాల కాలంగా ఒకే రూట్ మ్యాప్ లో ఆనవాయితీగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పైగా గణేష్ నిమజ్జన తరలింపు మార్గాలను (రూట్ మ్యాప్)ను నిర్ణయించేది ఓ ఎమ్మెల్యేనో, ఓ రాజకీయ నాయకుడో కాదని గుర్తు చేశారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని.. రూట్ మ్యాప్ ను నిర్ణయించే అధికారం అది పూర్తిగా ఐఏఎస్, ఐపీఎస్, జిల్లా ఉన్నతాధికారుల పరిధిలోకి వస్తుందని వెల్లడించారు. ఏది ఏమైనా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆదోనిలో ఏం జరిగినా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిపై నెట్టడం, ఆయన్ని విమర్శించడం ఎమ్మెల్యే పార్థసారథికి తగదన్నారు. ఒక ప్రతిపక్ష పార్టీగా మున్సిపాలిటీలో వైసీపీ పార్టీ తరపున తమకు మెజారిటీ బలం ఉన్నా కూడా పట్టణ అభివృద్ధి కోసం తాము అన్ని రకాల సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. ఎంతో అపార అనుభవం, ముందుచూపు ఉన్న ఏకైక వ్యక్తి ఆదోనిలో సాయిప్రసాద్ రెడ్డి ఒక్కరేనని వ్యాఖ్యానించారు. చీటికిమాటికి సాయి ప్రసాద్ రెడ్డిని నిందించడం మానుకుని, మీపై ఎంతో నమ్మకం ఉంచి ఓట్లు వేసిన ప్రజల కోసమైనా పార్థసారథి ఆదోనిని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఎంతో కష్టపడి ఆదోనికి మెడికల్ కాలేజీని తీసుకొచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం దాన్ని నీరుగార్చే విధంగా ప్రైవేట్ పరం చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. దాని పైన కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్యే పార్థసారథికి వారు సూచించారు. ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డి ఒకసారి ఓడిపోయినంత మాత్రాన ఆయనకు పోయేదేం లేదన్నారు. ఇప్పటికే ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపొందారు. మీరు ప్రజలను మభ్యపెట్టి అదృష్టంకొద్దీ ఇప్పుడే ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఆదోని ప్రజలే సాయిప్రసాద్ రెడ్డిని మళ్లీ ఘనంగా గెలిపించుకుంటారని వైసీపీ నాయకులు జోస్యం చెప్పారు.

## స్వచ్ఛతా హి సేవా చేపట్టండి- జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకుని రావాలని జిల్లా కల్టెర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి, డిపిఓ మంజుల వాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై ర్యాలీలు, మానవహారాలు, వర్క్‌షాపులు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకుని రావాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రారంభించి అన్ని ప్రదేశాలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయతీ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యకార్యదర్శి నీరబ్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి నీరబ్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

## రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**

వ్యవసాయ పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులంతా ఈ నెల 14వతేదీలోగా ఈ-కేవైసీ చేయించుకోవాలి ఏవో పవన్‌కుమార్ రైతులను కోరారు. గురువారం తుగ్గలిలో వీఏఏ లోహిత్, ఎంపీఈవో స్రవంతిల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ-కేవైసీ కార్యక్రమాన్ని ఏవో పవన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలను అధికారులు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ-కేవైసీ చేయించుకుంటేనే ప్రభుత్వం రైతుల కోసం అందించే సంక్షేమ పథకాలైన ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, సున్నావడ్డీ రుణాలు, పంట కొనుగోలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ తదితర పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బాలసరస్వతి, రైతులు పాల్గొన్నారు.

# మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న మల్లెల గ్రూప్ సభ్యులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద భాదితులకు మల్లెలగ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్‌రాజు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ స్టాల్ ను జూనియర్ కాలేజీ వద్ద గురువారం రెండో రోజు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వరద బాధితులను మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. విరాళాలు ఇచ్చి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గతంలో కేరళ, తమిళనాడు మొదలైన రాష్ట్రాల్లో ఏర్పడిన ప్రకృతి విపత్తుల నేపథ్యంలో తన సొంత ఆర్థిక సహాయ, సహకారాలతో, కొంతమంది దాతల దాతృత్వంతో సేవలను కొనసాగించడం జరిగిందని,ఇప్పుడు ప్రకృతి విపత్తులతో అతలాకుతలంతో విజయవాడ ప్రజలకు తగిన ఆర్థిక, సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశంతో సహాయార్థం స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఎమ్మిగనూరు పట్టణంలోనిలిటిల్ ప్లానెట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం మని మాధురిసిబ్బంది నిత్యవసరసరుకులు,బట్టలయజమాని దినేష్ రెడ్డి వస్త్రాలన తదితరులు విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముత్తు, సామెల్, అజిత్, సతీష్, హనుమంత పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

**విపత్తు వేళ పరిమళించిన మానవత్వం**

**వరద బాధితుల సహాయార్థం**

**ఎస్‌డిఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎస్ . కొండారెడ్డి రూ. రెండు లక్షల విరాళం**






**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వరద బారిన పడి సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలిచేందుకు దాతలు ముందుకొస్తున్నారు. సహాయక చర్యలను చేపడుతున్న ప్రభుత్వానికి తోడ్పాటు అందించేందుకు వివిధ వర్గాలు, ప్రాంతాల వారు విరాళాలను అందిస్తున్నారు. రాష్ట్రంలోవరద బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. సీఎం సహాయ నిధికి విరాళాలు వెల్లు వెత్తుతున్నాయి. తాజాగా వరద బాధితులను ఆదుకునేందుకు నంద్యాల నియోజక వర్గంలోని ఎస్‌డిఆర్ విద్యా సంస్థల చైర్మన్ శనివారపు కొండా రెడ్డి ముందుకొచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కి రెండు లక్షల రూపాయల విరాళం చెక్కులను జిల్లా కలెక్టర్ రాజకుమారికి,మంత్రి ఫరూక్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ డి ఆర్ విద్యా సంస్థల చైర్మన్ కొండా రెడ్డి మాట్లాడుతూ విజయవాడ చరిత్రలో కనీవినీ ఎరుగని వరద,భారీ వర్షాల కారణంగా నిరాశ్రయులైన వారికి ఆపన్నహస్తం అందిచేందుకు ఎస్‌డిఆర్ విద్యా సంస్థల తరుపున సిఎం సహాయ నిధికి రెండు లక్షల రూపాయలు విరాళంగా అందించామని తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డిని కలెక్టర్ రాజ కుమారి, మంత్రి ఫరూక్ అభినందించారు.

# గంగ ఒడికి చేరిన గణనాథుడు

**- బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు**

**- నిమజ్జనం వేడుకల్లో యువకులు ఉత్సాహం**



పైపాలెంలో లడ్డు వేలం పాట లో దక్కించుకున్న మర్రి నరేష్

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మిడుతూరు మండలంలోని పై పాలెం గ్రామంలో వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలోవినాయకుని నిమజ్జనం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. గత ఆరు రోజుల నుంచి వినాయకునికి వివిధ రకరకాలైన పిండివంటకాలతో నైవేద్యములు భక్తులు సమర్పించారు. బజరంగ్‌దళ్ యూత్ సభ్యులు హాజరై లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైపాలంలోవినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ప్రధాన రహదారుల వెంట మరియు పురవీధుల గుండా గణపతి బొప్పా మోరియా అంటూ యువకులు నినాదాల మధ్య వినాయకుడి నిమజ్జనం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముందుగా శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వేలంపాటలో లడ్డును మర్రి నరేష్15500 కలసం3816 పిక్కిలి వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు ,అనంతరంప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటికి లడ్డును మేల తాళాలతో ఇంటికి తీసుకెళ్లారు. ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం జరిగినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ యూత్ సభ్యులు నాయకులు భక్తులు, పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యను నివారిద్దాం..

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్యం, త్రాగు నీటి సరఫరా, విద్యుదీపాల ఏర్పాటు తదితర వాటిపై సమస్యలు తలేత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇంచార్జ్ ఈఓ, ఈఓపిఆర్డి తాహీర్ హూసేన్ వెల్లడించారు. గురువారం పంచాయితీ సమావేశ భవనంలో గ్రామ సర్పంచ్ పెద్దయ్యగారి తులసమ్మ అధ్యక్షతన సాధారణ సమాశాన్ని నిర్వహహించారు. ఈ సందర్భంగా తహీర్ హుసేన్ అజెండాలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం ద్వారా మేజర్ గ్రామ పంచాయితీకి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.40.00 లక్షల నిధులు అభివృద్ధికి మంజూరయ్యాయన్నారు. ఈ నిధులను 50 శాతం ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు, 50 శాతం నిధులు గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగు నీటి సరఫరాకు వెచ్చించవలసి ఉందన్నారు. గత నెల 23వ తేదిన గ్రామ పంచాయితీలో నిర్వహించిన గ్రామ సభలో ప్రజల నుండి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 53 అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు స్వీకరించామని వాటిని ఈ సాధారణ సమావేశంలో ఆమోదించి తీర్మాణాన్ని ఎంపీడిఓ ద్వారా జిల్లా కలెక్టర్కు పనుల మంజూరుకు పంపుతున్నట్లు తాహీర్ హుసేన్ తెలిపారు. ఈ పనులకు సంబంధించి రూ.6.00 కోట్లకు అంచనాలను రూపొందించామన్నారు. గ్రామంలో డోజర్ ద్వారా పిచ్చిమొక్కల తొలగింపు, మురికి చేత్త, చేదారం ఉన్న ప్రాంతంలో శుభపరసున్నామన్నారు. గ్రామంలో గత రెండు నెలల నుండి ఇప్పటి వరకు సుమారు. పంచాయితీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



ఉప సర్పంచ్ షేక్.మహమ్మద్‌సోహెల్ మాట్లాడుతూ జూన్ నెలలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఇళ్ళనిర్మాణాల అనుమతుల కోసంవచ్చిన దరఖాస్తులను కూడాకు సంబంధం లేకుండా జులైనెలచివరి వరకు వచ్చిన దరఖాస్తులను ఆమోదించి మంజూరు చేయాలని,తద్వారా పంచాయితీకి ఆదాయం లభిస్తుందని సూచించారు. అగస్టు నెల నుండి ఇంటి నిర్మాణ అనుమతుల కోసం కూడాకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం జి.ఓ విడుదల చేసిందన్నారు. ఈ విధానం వల్ల పంచాయితీ వచ్చే ఆదాయంలో 50 శాతం గండి పడుతుందన్నారు. వార్డు మేంబర్లు మహబూబ్, పెయింటర్ షరీఫ్, బురాందీన్, గౌసియా, ఖాజాబి, మన్సూర్, మౌళాళి, ఓబులేసు, శారద, కొత్త షబానా, గౌస్పీర్, షేక్.మాబుషరీఫ్, సచివాలయాల సిబ్బంది. పారిశుద్ధ్య, త్రాగు నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్ఐ షేక్ అబ్దుల్ నబి సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వర్మీ కంపోస్టుతో పంచాయతీ ఆదాయాన్ని పెంచాలి



చెత్త సంపద కేంద్రంను పరిశీలిస్తున్న డీఎల్పీవో నూర్జహన్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** అక్టోబరు నెల 2వ తేది నుంచి ప్రతి రోజు తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో వర్మీకంపోస్టును తయారు చేయాలని ఆదోని డీఎల్పీవో నూర్జహన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని వర్మీకంపోస్టు కేంద్రమును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17 వతేది నుంచి అక్టోబరు నెల 2వ తేది వరకు స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీ అధికారులు పాటించాలని కోరారు. గ్రామాలలో తాగునీటి సమస్య, వీధిదీపాల సమస్య లేకుండా చుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ మలాంగ్, సుబాన్, అనిల్ పాల్గొన్నారు.

# అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆళ్లగడ్డలో పర్యటించిన జిల్లా వైద్యాధికారి**



ప్రజలకు సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ, జిల్లా ఉప వైద్యాధికారి డా. జగదీష్ చంద్ర రెడ్డి లుప్రజలకు సూచించారు. గురువారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో వారు పర్యటించారు. రెండుసార్లుకంటే ఎక్కువ మోతాదులో విరేచనాలు అవుతుంటే స్థానిక ఆశా వర్కర్ ను గాని ఏ ఎన్ ఎంనుగాని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు క్లోరినేషన్ చేసిన త్రాగునీటిని అందించాలని ఆయన ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. నరసింహ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్‌ను కలిసిన సిపి. శ్రీనివాసరెడ్డి




మంత్రి ఎన్ ఎం డి ఫరూక్‌ను కలిసిన వాసు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రిఎన్ఎండి. ఫరూక్‌ని గురువారం నంద్యాలలోని టిడిపి కార్యాలయంలో ఆళ్లగడ్డకు చెందిన తాలూకా టిడిపి యువ నాయకులు, మాజీ కేంద్రకాటన్ బోర్డు సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి (వాసు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్, వాసులు రాజకీయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్, ఎంఎస్ఎన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉర్దూ క్లస్టర్ తొలగింపు ప్రయత్నం మానుకోవాలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ క్లస్టర్ తొలగింపు ప్రయత్నం విరమించుకోవాలని ఆర్‌వివిఎఫ్, – ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ, ఖాజా, రామంజీలు డిఈఓను డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ మైనర్ మీడియం పట్ల ప్రభుత్వం చిన్న చూపుతో ఉన్నదని , పారాయి భాష అయిన ఇంగ్లీష్ కు ప్రాధాన్యత ఇస్తున్నప్పుడు మైనర్ భాషల పట్ల ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** 44వ జాతీయ రహదారిపై గురువారం మండల పరిధిలోని మదార్‌పురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన శ్రావణ్ మహేష్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. గుంతకల్లు నుండి హైదరాబాదుకు వెళుతున్న శ్రావణ్ మహేష్ కారు పక్కకు ఆపి డ్రైవింగ్ సీటు నుండి కిందకు దిగుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం స్పీడుగా వచ్చి కారును శ్రావణ్ మహేష్‌ను ఢీకొనడంతో శ్రావణ్ మహేష్ రోడ్డు నుంచి ఎగిరి పడడంతో అతని నడుముకు, కాలుకి తీవ్ర రక్త గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్ పోలీస్ వారు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్ ద్వారా కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. హైవే పోలీసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు విచారణ చేపట్టారు.

# వక్ఫ్ బిల్లు సవరణను వ్యతిరేకిస్తూ ఈ మెయిల్ క్యాంపైన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

నంద్యాల ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్‌లో వక్ఫ్ బిల్లు అమైన్‌మెంట్ యాడ్స్ బిల్లుకు వ్యతిరేకంగా ఈ మెయిల్ క్యాంపైన్ నిర్వహించినట్లు కమిటి గౌరవాధ్యక్షులు అబులైస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెద్దలు ముస్లింల అభ్యున్నతికి తమ సొంత ఆస్తులను వక్ఫ్ చేశారన్నారు. నేడు ఈ ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా దేశంలో రాజ్యాంగం మైనార్టీలకు కల్పించిన హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఒక ఆయుధంగా వాడుకుంటుందన్నారు. అందు వల్ల ప్రతి ముస్లింలు అందరూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా అభ్యంతరాలను సెప్టెంబర్ 13లోగా పెద్ద సంఖ్యలో పంపించి అడ్డుకోవాలన్నారు.

సూర్య

శుక్రవారం | 13 సెప్టెంబర్ 2024

# శ్రీ కామేశ్వరీ అమ్మవారికి పట్టు చీరలు బహూకరణ



అధికారులకు పట్టు చీరలను అందజేస్తున్న దాతలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహించే ఉత్సవాలకై శ్రీ కామేశ్వరీ అమ్మవారి అలంకారానికి పట్టు చీరలను బహూకరించారు. గురువారం హైదరాబాద్‌కు చెందిన వారణాసి రామమోహన్‌రావు, విజయలక్ష్మి దంపతులు ఆలయంలోని అలంకార మండపంలో ఆలయ ఎఇఓ మధుకు 11 పట్టు చీరలను అందజేశారు. వేదపండితులు రవిశంకర్ అవధానికి ఈ చీరలను అందజేసి దసరా నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించాల్సిందిగా భక్తులు కోరారు. వేదపండితులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అమ్మవారికి ప్రతి ఏడాది పట్టు చీరలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి వేద ఆశీర్వచనం అందజేశారు.



అమ్మవారికి పట్టు చీరలు

# మంత్రిని సన్మానించిన మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు



మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సన్మానిస్తున్న మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్‌డిఏ కూటమి నంద్యాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా గెలుపొంది ప్రస్తుత ఏపి రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను జిల్లా కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డా. వైకె విశ్వనాథ్ మాదిగ, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జి మాదిగలు మంత్రిని పూలవమాలలతో సత్కరించారు. అనంతరం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గత 30 ఏళ్ళుగా మందకృష్ణ నాయకత్వంలో తమ జీవితాలను త్యాగం చేసిన జిల్లాలోని సీనియర్ నాయకులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ నాయకులు నరసింహులు, ఎంఎస్‌పి జాతీయ నాయకులు ఈశ్వరయ్య, రమణ, సామేలు, మునెయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి విరాళాలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధికి నంద్యాల కరుణామయ స్కూల్స్ అధినేత దస్తగిరి, దండె సురేష్, విద్యార్థినీ విద్యార్థులు, ఎస్‌డిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత కొండారెడ్డి తదితరులు వరద విపత్తుల కారణంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎస్‌డిఆర్ స్కూల్స్ రూ.లక్ష, కరుణమయ స్కూల్స్ రూ.30వేలు మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన వారికి తమవంతు సహాయంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్రంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా నంద్యాల విద్యాసంస్థల తరపున ఆపన్న హస్తం అందజేస్తున్నారని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు సేవా గుణం అలవాటు చేయాలన్నారు. ఈసందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు కష్టాలలో ఆదుకొనే గుణం విద్యాసంసమథల్లో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని ఒక్క పిలుపుతో విద్యార్థినీ విద్యార్థులు సీఎం సహాయ నిధికి అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండిఒ ఫయాజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




కరుణామయ స్కూల్స్ అధినేత దస్తగిరి, సురేష్‌లు సీఎం సహాయ నిధికి చెక్కును మంత్రి ఫరూక్‌కు అందజేస్తున్న దృశ్యం

# ఆలూరు క్రీడా ఆణిముత్యం

## ఆసియా బీచ్ సేపక్‌తక్రా చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన మధు

## చైనాలో జరగునున్న పోటీలకు భారతజట్టుకు మధు ప్రాతినిధ్యం

## ఆనందాలు వెల్లిబుచ్చిన ఆలూరు యువకులు



ఆసియా బీచ్ సేపక్‌తక్రా చాంపియన్ షిప్‌కు ఎంపికైన కురువ మధు

**ఆలూరు,మేజర్ న్యూస్ః** ఆలూరు పట్టణానికి చెందిన కురువ గోబి బసవరాజు కుమారుడు మధు చైనా దేశంలో కింగ్ డావ్‌లో ఈ నెల 18 నుండి 23వరకు జరగనున్న ఆసియాబీచ్ యు-23సేపక్‌తక్రా చాంపియన్ షిప్ పోటీలలో కర్నూలు జిల్లా ఆలూరు పట్టణానికి చెందిన యువకుడు జాతీయ పోటీలకు ఎంపికకావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆలూరులో మధు నివాసంలో పలువురు కురువసంఘం నాయకులు మల్లయ్య,లింగా,టిడిపి యువ నాయకులు రాము యాదవ్,బాలచంద్ర,అంజి,అంబన్న,మల్లి తదితరులు వారికి అభినందనలు తెలిపారు. ఆలూరు లాంటి మారుమూల ప్రాంతం నుండి పేద సామాన్య కుటుంబంలో జన్మించిన కురువ మధు తండ్రి బసవరాజు గోబి సెంటర్ నిర్వహిస్తుండగా తండ్రికి చేదోడు వాదోడుగా నిలుస్తూ విద్యతో పాటు ఆటల్లో రాణించారు. గతంలో ఎన్నో పథకాలను సాదించినా తమ కుమారుడు జాతీయస్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని ఆలూరు వాసులు తెలిపారు.

# విలువైన వజ్రం లభ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండల పరిధిలోని బొల్లవానిపల్లె గ్రామానికి చెందిన ఓ మహిళ పొలంలో పనిచేస్తుండగా విలువైన వజ్రం దొరికినట్లు సమాచారం. ఆ వజ్రాన్ని జొన్నగిరి గ్రామానికి చెందిన ఓ వ్యాపారస్తుడికి రూ.2.40లక్షలకు అమ్మినట్లు తెలిసింది.

## జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని

# కర్నూలు ఎంపీ సందర్శన



కార్యాలయాన్ని సందర్శిస్తున్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా నడుచుకొని, వారికి అన్ని విధాలుగా సేవలు అందించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. గురువారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకవచ్చారు. ప్రధానంగా పార్కింగ్, టాయిలెట్స్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా రిజిస్ట్రార్ నాగలింగేశ్వరరావుతో సమావేశమైన ఎంపీ నాగరాజు కార్యాలయంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి అర్షద్, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

## వైద్య వృత్తికే వన్నె తెచ్చేలా...

# విధులు నిర్వహించాలి : ఎమ్మెల్యే బుడ్డా

- ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి వైద్య సేవలందించండి
- డాక్టర్ల, మందుల కొరత లేకుండా చేస్తా
- 100 పడకల ఆసుపత్రిగా చేసేందుకు కృషి చేస్తా
- శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



రోగులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా




కమిటి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేవుడి తర్వాత స్థానం వైద్యులకే ఉందని, ఆత్మకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు వివిధ రోగాలతో వస్తుంటారని, సకాలంలో స్పందిస్తు వైద్య వృత్తికే వన్యతెచ్చేలా అంకిత భావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య సామాజిక కేంద్రం అభివృద్ధి కమిటి సమావేశాన్ని సూపరెండెంట్ డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా , ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే బుడ్డాను డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగి ఆసుపత్రి స్థితి గతులపై అందిస్తున్న వైద్యసేవలు, డాక్టర్లు, వైద్య సిబ్బంది కొరత, మందుల కొరత, నీటి సరఫరా , రోగులకు అందిస్తున్న వసతులపై డాక్టర్ రాయుడును అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలోని రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, మందులు, వైద్యుల, సిబ్బంది పనితీరుపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే వైద్యులు, సిబ్బంది, మందుల కొరత ఉంటే వాటిపై చర్యలు తీసుకొని పరిష్కరిస్తానని అన్నారు. ఆసుపత్రిలో రోగులు ఇబ్బంది పడకుండా ఉండేలా నీటి సరఫరా అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే సిసి కెమెరాలు, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని అన్నారు. ఆసుపత్రికి రోగులు ఎంతో ఆశతో మెరుగైన వైద్యం అందుతుందని రాత్రనక, పగలనకు వస్తుంటారని, వారి పట్ల వైద్యులు, సిబ్బంది అప్యాయతగా పలకరిస్తు మెరుగైన వైద్య సేవలందించాలని అన్నారు. దేవుడి తర్వాత స్థానం వైద్యులకే ఉందనే విషయాన్ని తెలుసుకొని వైద్య వృత్తికే వన్యతెచ్చేలా అంకిత భావంతో విధులు నిర్వహించాలని అన్నారు. నిర్లక్ష్యం వహించి రోగులకు సక్రమంగా వైద్యం అందించక ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎంతటివారైనా సరే సహించేది లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే నిర్లక్ష్యం, సరైన వైద్యం అందదు అనే అనుమానం ప్రజల్లో ఉందని, అలా కాకుండా మెరుగైన వైద్యసేవలతో ప్రజల్లో నమ్మకాన్ని కలిగించి ప్రజలు మన్ననలు పొందాలని అన్నారు. ఆసుపత్రిని అన్నివిధాలుగా అభివృద్ధిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే తన ధ్యేయమని, నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రసన్న లక్ష్మి, కవిత, అనుపమ,షౌకత్ కదిర్, నాగరాజు, నర్సింగ్ ఆఫీసర్ వసంతమ్మ, టిబి సూపర్‌వైజర్ మస్తానయ్య, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివప్రసాద్ రెడ్డి, ఎంపిడిఓ మోహన్ కుమార్, మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వర గౌడు, వృద్ధాశ్రమం మానవతా నిలయం నిర్వాహకులు యుగంధర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.